ప్రజాశక్తి

సోమవారం 22 జులై 2024 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

సమస్యలు... చర్చించేనా..?

- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- బందరులో ఆయిల్ రిఫైనరీకి భూ కేటాయింపులు పెండింగ్
- ప్రకాశం దిగువన ముందుకు సాగని రెండు బ్యారేజీల నిర్మాణం
- కాలువలు, డ్రైనేజీలు, రహదారులు అధ్వానం



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

16వ అసెంబ్లీ రెండో సమావేశాలు నేటి నుండి జరగనున్నాయి. దీనిలో భాగంగా ప్రస్తుత ఓట్ ఆన్ ఎకౌంట్ గడువు ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో మరో రెండు నెలల పాటు కొనసాగించేలా ఆర్డినెన్స్ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లాలో నెలకొన్న సమస్యలు చర్చకు వస్తాయన్న ఆశలు అందరిలో నెలకొన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో కృష్ణాజిల్లా అభివృద్ధికి కూటమి నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంది. దీనికి తోడు మచిలీపట్నంలో పోర్టు నిర్మాణం నేపథ్యంలో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఈ ప్రాంతంలో ఐదు వేల ఎకరాల భూమిని కేటాయిస్తామని ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతినిధులు చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. పారిశ్రామికవాడకు, ఆయిల్ రిఫైనరీకి ఈ ప్రాంతంలో భూములు కేటాయింపుపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారింది. జిల్లాలో కీలకమైన వ్యవసాయరంగానికి అవసరమైన నీటి సరఫరాకు, పంట భూముల ముంపు సమస్యను పరిష్కరించడంలో గత వైసిపి ప్రభుత్వం విఫలమైంది. కాలువలు, డ్రెయిన్లలో సకాలంలో తూడు, గుర్రపుడెక్క, పూడిక తీత పనులు నిర్వహించకపోవడంతో ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నూతన ప్రభుత్వం వీటి మరమ్మతులతో పాటు సమస్య శాశ్వత పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. 25 మండలాల్లో 1500 కిలో మీటర్ల విస్తరించి ఉన్న ఆర్ అండ్ బి రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మరోపక్క న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డిబి) నిధులతో చేపట్టిన ఏడు రహదారులు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో మధ్యలోనే నిలిచిపోయింది. పెనమలూరు మండలం చోడవరం గ్రామం (మిగతా 2లో)

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

- యుద్ధప్రాతిపదికన డ్రైన్లలో సిల్టు తొలగింపు
- మంచినీటి సరఫరా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి
- ఇన్‌ఛార్జి కమిషనర్ డాక్టర్ ఎ.మహేష్

ప్రజాశక్తి-విజయవాడ



విజయవాడ నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని, వర్షపు నీటితో పాటు మురుగునీటి ప్రవాహం ఎక్కడా ఆగకుండా డ్రైన్లలో సిల్టు పనులు ముమ్మరం చేశామని విఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కమిషనర్ డాక్టర్ ఎ.మహేష్ తెలిపారు. గత నాలుగు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, రహదారుల వెంట నీరు నిలబడకుండా మోటార్ల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు చెప్పారు. వర్షాల నేపథ్యంలో నగరంలో చేపట్టిన పలు పనుల గురించి ఆయన 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.



ప్రశ్న: లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడకుండా తీసుకున్న చర్యలేమిటి?

నగరంలో ఎక్కడా నీటి ముంపుకు గురికాకుండా ఉండేందుకు ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం, ఇతర విభాగాల అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసి, నిరంతరం ఎక్కడికక్కడ మోటార్ ఇంజన్లతో నీటిని బయటకు పంపించడం జరుగుతుంది. రహదారుల వెంట, వీధుల్లో, లోతట్టు ప్రాంతాల్లోని నీటిని పూర్తిగా బయటకు పంపిస్తున్నాం.

ప్రశ్న: డ్రైన్లలో సిల్టు తొలగింపుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

డ్రైన్లలో సిల్టు తొలగింపు ప్రక్రియను ఒక ప్రత్యేక కార్యక్రమంగా తీసుకొని ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగంనకు చెందిన అధికారులు, కార్మికులతో పని చేయించడం జరుగుతుంది. సిల్టు పేరుకుపోయి డ్రైన్లు ఎక్కడెక్కడ ఇబ్బందికరంగా, సమస్యగా ఉందో అటువంటి చోట్ల ప్రత్యేకంగా గుర్తించి, పెద్ద ఎత్తున సిల్టును తొలగించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశాం. సిల్టు తొలగింపు పని శనివారం నాటికి 96 శాతం పూర్తి కాగా, మిగిలిన నాలుగు శాతం పని చూడా ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉంది. 970 కిలోమీటర్ల పొడవున నగరంలో మేజర్ డ్రైన్లు ఉంటే 920 కిలోమీటర్ల పొడవునా సిల్టు తొలగింపు ప్రక్రియను ముగించాం. టెండర్లు పిలిచి, తద్వారా కాంట్రాక్టర్ ద్వారా ఈ పనులు చేయించాం. మేజర్ డ్రెయిన్లు, అవుట్‌పాల్ డ్రైన్లు, కచ్చా డ్రైన్లలో సిల్టు తొలగింపు టెండర్ ద్వారా కాంట్రాక్టర్‌కు పని అప్పగించి, ప్రత్యేక కార్మికులతో పని చేయించడం జరుగుతుంది. సిల్టు తొలగింపు వల్ల నగరంలోని ఇఎస్‌ఐ జంక్షన్ వద్ద, అలాగే పలు జంక్షన్ల వద్ద డ్రైన్లు ఓవర్ ఫ్లో ఆగింది. (మిగతా 2లో)



పురోగమన వైతాళికుల చిత్రాలను తిలకిస్తున్న కవులు, రచయితలు


వైతాళికుల చిత్రపటాలు ఆవిష్కరణ



మాట్లాడుతున్న నవలా రచయిత్రి డాక్టర్ మల్లేశ్వరి

మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్టిస్ట్ అరసవిల్లి గిరిధర్ చిత్రీకరించిన 32 మంది పురోగమన వైతాళికుల చిత్రపటాలను బాలోత్సవ్ భవన్‌లో ప్రముఖ సాహితీ విమర్శకులు తెలకపల్లి రవి, కథ, నవలా రచయిత్రి డాక్టర్ కె.వి.మల్లేశ్వరి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ కవులు, రచయితలు, గాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్‌ను ఎంబివికె నిర్వాహకులు సత్కరించారు.

... వార్త ప్రధాన సంచికలో



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



అరసవిల్లి గిరిధర్‌ను సత్కరిస్తున్న ఎంబివికె నిర్వాహకులు

కిడ్నీ వ్యాధితో ఇద్దరు మృతి

... వార్త ప్రధాన సంచికలో





కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల విస్తృత సమావేశాల్లో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిహెచ్.బాబూరావు

ప్రజా సమస్యలపై ఐక్య కార్యాచరణ

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సిపిఎం విస్తృత సమావేశాల్లో నేతల పిలుపు

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సిపిఎం విస్తృత సమావేశాలు ఆదివారం జరిగాయి. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. ఆయా జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశాల్లో చర్చించారు. భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఐక్య కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మతోన్మాద వ్యతిరేక శక్తుల్ని కూడగట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంస్కరణలకు వ్యతిరేకంగా అన్ని ప్రజా సంఘాలతో విశాల వేదికలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దుష్ట చర్యలను తిప్పికొట్టాలని, రాష్ట్రాల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ...వార్తలు 5, 8వ పేజీల్లో

నేడు ప్రజా ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

సమస్యలు... చర్చించేనా..?

మంగళగిరి మండలం రామచంద్రాపురం వద్ద 4.25 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో బ్యారేజీ నిర్మాణానికి రూ.1215 కోట్ల వ్యయం అవుతుందని, 65 కిలో మీటర్ల దిగువన మోపిదేవి మండలం బండికోళ్లలంక, రేపల్లి మండలం తూర్పు పాలెం వద్ద 5.75 టిఎంసిలు నిల్వ సామర్థ్యంతో నిర్మాణానికి రూ.1350 కోట్లు వ్యయం అవుతుందని అంచనాలు రూపొందించారు. పమిడిముక్కల మండలంలోని లంక వద్ద కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి రాష్ట్ర విభజనకు పూర్వం శంకుస్థాపన జరిగినా ఇప్పటికి ముందుకు సాగడం లేదు. ఎదురుమొండి దీవుల వద్ద వంతెన నిర్మాణం మాటలకే పరిమితమైంది. జిల్లాలో మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల నిర్మాణంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో కదలిక వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

ప్రశ్న: సిల్టు తొలగింపు కాంట్రాక్టర్లకు వరంగా తయారయిందనే విమర్శ ఉందా?

నాణ్యతా ప్రమాణాలకనుగుణంగానే డ్రైన్లలో పూడిక, సిల్టు తొలగింపు పనిని పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనిలో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీల్లేకుండా తనతో పాటు చీఫ్ ఇంజినీర్, ఆయా జోనల్ కమిషనర్లు జరిగిన పనులను పరిశీలించడం, బిల్లులు కూడా ఎప్పటికప్పుడు ఎరిఫికేషన్ చేసి, ఖచ్చితంగా పని జరిగితేనే బిల్లులు ఇవ్వడం జరుగుతుంది. పని చేయకుండా ఒక్క రూపాయి కూడా చెల్లించడానికి వీలు లేదు.

ప్రశ్న: మీడియం, మైనర్ డ్రైన్లలో సిల్టు తొలగింపు ఎవరు చేస్తున్నారు?

ఈ డ్రైన్లలోని సిల్టు తొలగింపు పనిని ప్రజారోగ్య విభాగం నుంచి సిల్టు తొలగింపు కార్మికులను అదనంగా ఏర్పాటు చేసి, పనిని పూర్తి చేయించడం జరుగుతుంది. మీడియం, మైనర్ రెండు రకాల డ్రైన్లలో కూడా పెద్ద ఎత్తున చేస్తున్నారు.

ప్రశ్న: మంచినీటి సరఫరా వ్యవస్థపై వివరించండి?

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, కుమ్మరపాలెం సెంటర్‌లోని హెడ్ వాటర్ వర్క్స్, గంగిరెద్దులదిబ్బ, రామలింగేశ్వర్‌నగర్ ప్లాంట్ ద్వారా రోజుకు 58 మిలియన్ గ్యాలన్ల నీటిని శుద్ధి చేసి మూడు సర్కిల్స్ పరిధిలోని 73 ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు నింపి మంచినీటి పైప్‌ల ద్వారా నగర ప్రజలకు సరఫరా చేయిస్తున్నాం. 95 శాతం వరకు శుద్ధిచేసిన కృష్ణా నీటిని ప్రజలకు అందిస్తున్నాం. మిగిలిన ఐదు శాతం సప్లమెంటరీగా బోర్ నీటిని సరఫరా చేస్తున్నాం.క్లోరినేషన్ టెస్ట్‌ను విఎంసికి చెందిన వాటర్ వర్క్స్ స్టాఫ్‌తో నిరంతరం చేయిస్తుంటాం. బ్యాక్టీరియాలజికల్ టెస్ట్‌ను గుంటూరు ల్యాబ్‌కు పంపిస్తున్నాం. అలాగే ర్యాండమ్‌గా హెచ్ 2 ఎస్ (హైడ్రోజన్ సల్ఫేట్) టెస్ట్ చేయిస్తున్నాం. ప్రస్తుతం వరకు వీటిల్లో ఏ టెస్ట్ కూడా నెగిటివ్ రాలేదు.

ప్రశ్న: సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకున్న చర్యలేమిటి?

సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మలేరియా వ్యాప్తి నివారణకు, లార్వా నివారణకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంబూచియా చేపలను 1.5 లక్షలు ప్రత్యేకంగా చేపల పిల్లలను ఇవ్వడం జరుగుతుంది. చిన్న వీడియోల రూపంలో 30 సెకన్లు మించకుండా చేసి ప్రజలకు వివరించడం జరుగుతుంది.

ప్రశ్న: వాటర్‌పైప్‌లైన్ల లీకేజీలను ఎలా అరికడుతున్నారు?

లీకేజీల నివారణకు చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. డ్రైన్ క్రాసింగ్‌ను గుర్తించడం, లీకేజీలను అరికట్టడం జరుగుతుంది. 50 మంది వరకు అదనంగా సర్కిల్-3లో ఔట్ సోర్సింగ్ కార్మికులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయించి, పనులు చేయిస్తున్నాం.

అంబాపురంలో భారీ చోరీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ రూరల్ మండలం అంబాపురంలో ఓ ఇంటి తాళం పగులకొట్టి చోరీ జరిగిన సంఘటనపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అంబాపురంలో అల్లంపల్లి మణికంఠ కుటుంబం నివాసం వుంటున్నారు. ఈయన కబేళాలోని ఓ గ్రీజు కంపెనీలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. వీరికి ఇద్దరు పిల్లలు. పిల్లలకు స్కూల్ సెలవు కావటంతో భార్య, పిల్లలు శనివారం బంధువుల ఇంటికి వెళ్ళారు. మణికంఠ కూడా బంధువుల ఇంటికి వెళ్ళి అక్కడే వుండిపోయారు. దీంతో ఇంటి తాళం పగులకొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా బీరువా పగుల కొట్టబడి అందులో బట్టలు చెల్లా చెదురుగా పడి వున్నాయి. బీరువాలో ఉండాల్సిన 66 గ్రాముల బంగారు వస్తువులు, 50 గ్రాముల వెండి, లక్షా 27 వేల రూపాయల నగదు కనిపించలేదు. దీంతో చోరీకి గురైనట్లు గుర్తించిన మణికంఠ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఏసిపి మురళీకృష్ణ, సిఐ గణేష్. సిబ్బంది చోరీ జరిగిన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితుడు మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.



ఆటోను ఢీకొన్న కారు

• ఇద్దరు మృతి • నలుగురికి గాయాలు



ప్రజాశక్తి వత్సవాయి : కారు అతివేగంతో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో ఇద్దరు చనిపోగా నలుగురు తీవ్ర గాయాలైన సంఘటన తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, జగన్నాధపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు వత్సవాయి మండలం కన్నె వీడు గ్రామానికి చెందిన కరిసే వెంకటరత్నం భార్య కరిసే సుజాత ఆరోగ్య నిమిత్తం ఈనెల 18వ తేదీన ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. అక్కడ ఆపరేషన్ నిమిత్తం మూడు రోజులు ఉండి ఆపరేషన్ చేయించుకొని తిరుగు ప్రయాణంలో ఆటో మాట్లాడుకొని ఖమ్మం నుండి వస్తుండగా జగన్నాధపురం గ్రామం దాటిన తర్వాత బోనకల్లు వైపు నుండి వస్తున్న సఫారీ (టీఎస్ 04 ఎస్ కె 9979) ఎదురుగా వచ్చి ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న క రిసె వెంకటరత్నం(51), కరిసే సుజాత, చావల శాంతమ్మ, చెరుకుపల్లి హైమావతి(50), చెరుకుపల్లి రాంబాబు, ఆటో డ్రైవర్ ఎండీ సిరాజ్ వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొనటంతో కరిసే వెంకటరత్నం అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటరత్నం బామ్మర్ది భార్య చెరుకుపల్లి హైమావతి తీవ్ర గాయాలు కాగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి మిగతా వారిని కూడా తరలించగా హైమావతి చికిత్స పొందుతూ మతి చెందింది. హైమావతి ది కాపుగల్లు గ్రామం, కోదాడ మండలం సూర్యాపేట జిల్లా, వెంకటరత్నంకు హైమావతి బామ్మర్ది భార్య అవుతుంది. వెంకటరత్నం భార్య సుజాతకుడు రెండు కాళ్ల విరిగిపోయాయి. వెంకటరత్నం అక్క చావల శాంతమ్మకు ఒక కాలు చెయ్యి విరిగింది. వెంకటరత్నం బామ్మర్ది చెరుకుపల్లి రాంబాబు, ఆటో డ్రైవర్ ఎండి సిరాజ్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. కరిశ వెంకటరత్నం కన్నె వీడు సొసైటీలో అటెండర్ గా పనిచేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు సతీష్ గడ్ లో పోస్ట్ మాన్ గా పనిచేస్తున్నారు. హైమావతికి కుమార్తె ఉన్నారు. చెరుకుపల్లి రాంబాబు తలకు బలమైన గాయం కావడంతో పాటు చెయ్యి విరగడంతో డాక్టర్లు రెండు రోజుల దాకా చెప్పలేవని తెలిపారు.కరిసే సుజాతను,చావల శాంతమును వీరిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చింతకాని ఎస్ఐ నాగుల మీరా కేసు నమో చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం వెంకటరత్నాన్ని కన్నెవేడు, హైమావతిని కాపుగల్లు తీసుకెళ్లారు.

రోడ్డుపై మురుగునీరు రాకుండా చర్యలు : మహేష్

ప్రజాశక్తి-విజయవాడ: గత వారం రోజులుగా నిరంతరంగా వర్షం కురవడం వల్ల కొండ ప్రాంతంలోని గోడలు నాని పగిలిపోవడం వల్ల కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఆపద ఉండే అవకాశాలు ఉన్నాయని, వారిని అవసరమైతే పునరావస కేంద్రాలకు తరలించాలని, జోనల్ కమిషనర్లు నిరంతరంగా సెక్రటరీలని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆపద కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఎ.మహేష్ ఆదేశాలిచ్చారు. తన పర్యటనలో భాగంగా ఆదివారం సిద్ధార్థ నగర్, ఆంధ్రప్రభ కాలనీ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలందరూ వ్యర్ధాల సేకరణ వ్యాన్ వచ్చినప్పుడు మాత్రమే వ్యర్ధాలను విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బందికి ఇవ్వాలన్నారు. రోడ్డుమీద కానీ సైడ్ కాలువల్లో కానీ ఎట్టి పరిస్థితుల్లో వ్యర్ధాలను పారివేయకూడదని ప్రజలను కోరారు.

మార్కెట్లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ గురిల్లా 450

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

రాయల్ ఎన్‌ఫీల్డ్ తన ప్రీమియం మోడరన్ రోడ్‌స్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ గురిల్లా 450ని మార్కెట్లోకి విడుదల చేసినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ధృఢత్వం ప్రతిబింబించే, ఖచ్చితమైన విసెరల్ రైడింగ్ అనుభవం కోసం తయారుచేశారన్నారు. గురిల్లా 450 అనేది శక్తివంతమైన, బహుముఖ అధునాతనమైన మోటార్ సైకిల్ అన్నారు. లైనప్ అనలాగ్, డాష్, ఫ్లాష్ ఐదు వైబ్రెంట్ కలర్స్‌లలో లభిస్తుందన్నారు. రూ.2.39 లక్షలుగా నిర్ణయించారని ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభించినట్లు తెలిపారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
IA No. 280 / 2021 in O.S No. 686 / 2021

బిట్వీన్:
నారదాసు లక్ష్మణరావు ....పిటీషనర్ / వాది
మరియు
1)కాకాని నాగరత్నం@రత్నకుమారి, 2) తాడికొండ మల్లేశ్వరి ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

టు:
R-1/D-1:కాకాని నాగరత్నం @ రత్నకుమారి, **W/o.** వెంకటేశ్వర్లు, **R/o.** డోర్.నెం.7-50, ప్రసాదంపాడు, విజయవాడ, **N.T.R.** కృష్ణాజిల్లా.
R-2/D-2:తాడికొండ మల్లేశ్వరి,**W/o.** గుంటుపల్లి కోటేశ్వర రావు,R/o. డోర్.నెం.24-4-1014, ఆర్.అగ్రహారం, గుంటూరు.

పైనెంబరు దావా/పిటీషనులోని 1, 2 ప్రతివాదులు/రెస్పాండెంట్లు ఇరువురకు శ్రీ కోర్టు వారిద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ ముట్టక కాలయాపణ చేయుచున్నారనియూ ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తము గాను **ది.24-07-2024 ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని, మీప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలెను.లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:24-07-2024

కె. గోపాలకృష్ణ, అడ్వకేట్.
6/18 బ్రాడీపేట,గుంటూరు. సెల్: 9885450193

మహారాజశ్రీ నరసరావుపేట జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం. 328/2023

Between :
Surapaneni Prem Chand
S/o Late Raghavendra Rao .... Plaintiff
Vs
1) Kowthavarapu Venugopal Rao
2) Surapaneni Raja Nagendra Prasad Chowdary .... Defendants
To,
1) Kowthavarapu Venugopal Rao S/o Papa Rao, Hindu, aged about 52 years, Door No. 54-14/2/7/2, Srinivasa Bank Colony, Bharathi Nagar, Vijayawada Town.
2) Surapananeni Raja Nagendra Prasad Chowdary S/o Madhusudhana Rao, Business, Flat No. 106, , Sundaram Block, Ramaraja Nagar, Secunderabad Town, Telangana State.

పై నెంబరు గల దావాలో వాది మిమ్మల్ని ప్రతివాదులుగా చూపించినారు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కావాలనే కాలయాపన చేస్తూ వున్నందున, శ్రీ కోర్టువారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు ఆర్డరు వేసినారు. వాయిదా : 5-8-2024. ఆ రోజున మీరు కాని, మీ వకీలు ద్వారా గానీ వచ్చి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మిమ్మల్ని పరోక్షంగా తీర్మానించబడును.
బై ఆర్డర్ ఆఫ్ కోర్టు
వాయిదా తేది : 5-8-2024.

జి.సుధీర్‌కుమార్, అడ్వకేట్,
నరసరావుపేట. ప్రకాశ్‌నగర్, నరసరావుపేట.

Capital MMACC Society Limited
Regd.No.AMC/KNA/DCO/2018/09
#27-12-34,1st Floor,BSN Reddy Complex,Gudavalli vari Veedi,Governorpet
Near Buckinghampet Post office,Vijayawada-520002 PH:0866 2577323

మహాజనసభ నోటీసు మరియు ఆహ్వానం

Capital MMACC Society Limited వారి 6 వ మహాజనసభ సమావేశము 24.08.2024, శనివారం, సాయంత్రం 4.00 గం॥లకు విజయవాడ గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళ్యాణ మండపం నందు ఈక్రింది ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున సొసైటీ సభ్యులందరు మహాజనసభలో పాల్గొని మహాజనసభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు :

1. To consider the Annual Report of the activities of the Society for the year 2023-24 (being circulated separately).
2. To consider the Statement of Accounts & Statutory Audit Report for the year 2023-24 (being circulated separately).
3. To consider the long - term perspective plan and annual operational plan and budgets for fy-2024-25 (being circulated separately).
4. To Approve the Distribution of Net Profit/ Surplus for the year 2023-24
5. To consider appointment of Statutory Auditor and Internal Auditor for the year 2024-25 and fix remuneration.
6. To Review on overdue loans of the society.
7. To Approve the remuneration paid / payable to the Directors.
8. To Approve for payment of Interest on share capital and patronize dividend to the members for Fy . 2023-24
9. Approval of various resolutions passed by the Board of Directors and Committees for the year 2023-2024.
10. To Approve for Welfare Expenses incurred for members of the society for the year 2023-2024
11. To Constitute arbitration committee consisting of 3 members for the year 2024-2025.
12. Any other subject with the permission of the Chair.

For & on behalf of Board of Directors
Place : vijayawada
Dated : 22.07.2024
(E.Krishnaveni)
SECRETARY

పెడనలో ఇరు వర్గాల ఘర్షణ

- పోలీస్ పికెట్ ఏర్పాటు

ప్రజాశక్తి-పెడన : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో ఇరువర్గాలు ఘర్షణ పడిన సంఘటన పెడన పట్టణంలోని ఆరోవార్డులో ఆదివారం జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాల వారిని చెదరగొట్టి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే పట్టణ పరిధిలోని ఆరో వార్డులో కృష్ణ తులసి థియేటర్ వద్ద ఎస్సీ కాలనీలో కొంతకాలం క్రితం అబ్దుల్ సలాం, అతని బంధువులు రెండు ఇళ్లను కొనుగోలు చేసి జీవనాన్ని సాగిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా ఎస్సీ, ఎస్టీలకు చెందినది కావడంతో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గతంలో ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ అబ్దుల్ సలాం అతని బంధువులు మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, జిల్లా కలెక్టర్లకు అర్జీలు దాఖలు చేశారు. అంతేకాకుండా 2019లో హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్లో ఉంది. ఇదిలా ఉండగా పది రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా గతంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహం కూలిపోయే ప్రమాదం ఉండడంతో స్థానిక కాలనీవాసులు కమిటీ సభ్యులుగా ఏర్పడి విగ్రహాన్ని పడిపోకుండా ఉండేందుకు సిమెంటు, కాంక్రీట్‌తో దిమ్మను ఆదివారం ఉదయం ఏర్పాటు చేశారు. దీనిపై ఆగ్రహించిన అబ్దుల్ సలాం అతను బంధువులు గునపాలు, పారలతో శిథిల వ్యవస్థలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేసి ప్రయత్నాన్ని చేశారు. దీంతో స్థానికులకు అలాగే అబ్దుల్ కలాం కుటుంబ సభ్యులకు వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ కమిటీ సభ్యులు హుటాహుటిన పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహం వర్షాల వలన కూలిపోయే ప్రమాదం ఉందని అందువల్లనే కాంక్రీట్ వేసామని కాలనీ వాసులు వివరించారు. ఇంతలో సమాచారం అందుకున్న సిఐ నాగేంద్ర ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాస్‌లు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారించారు. అనంతరం పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.



విగ్రహాన్ని కూల్చివేస్తున్న అబ్దుల్ సలాం



అబ్దుల్ సలాం కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న పోలీసులు



మురుగు కాలువల్లో పూడికతీత

ప్రజాశక్తి-గన్నవరం : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా దావాజీగూడెం రమణమ్మ చెరువులో మురుగునీరు నిలిచిపోయింది. ఈ సమస్య పరిష్కారానికి బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ప్రొక్లెయిన్‌తో కాలవల్లో పూడిక తీయించారు. వర్షం నీటితో పాటు మురుగునీరు కిందకు పోయేలా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా దావాజీగూడెం రోడ్డు అభివద్ధికి చర్యలు చేపట్టారు. గ్రావెల్ తోలించి రోడ్డును అభివద్ధి చేస్తున్నారు. అదేవిధంగా దళితవాడ ఏరియాలో మురుగునీరు నిలవకుండా ఉండేందుకు కాలవల్లో పూడిక తీయించారు. ప్రజలకు ఇబ్బంది కలకుండా చూస్తున్నట్లు ఆమె తెలిపారు. డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నామన్నారు.



అధ్వానంగా నడకుదురు రోడ్డు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నుండి నడకుదురు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి కుంటలు పడి నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ప్రమాదాలు గురవుతున్నారు. ఒకసారి కిరివైపులా అంచులు కోతకు రోడ్డు గుర్రై అంచులు కుంచించుకుపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పించడం కూడా కష్టమవుతుందని ఆర్టిసి డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవనిగడ్డ నుండి విజయవాడ కనకట్ట బస్సు ఈ రహదారి వెంట రోజుకు 56 ట్రిప్పులు తిరుగుతున్నాయి. కృష్ణా నది పరివాహ ప్రాంతం శ్రీకాకుళం నుండి అధిక లోడుతో ఇసుక టిప్పర్లు తిరగటంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ప్రతిరోజు పమిడిముక్కల మండలం లంకపల్లి, శ్రీకాకుళం, పాప వినాశనం, వెలివోలు, నడకుదురు తదితర గ్రామాల నుండి విద్యాసంస్థల బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. చల్లపల్లి నుండి నడకుదురు ప్రధాన రహదారి మధ్యలో మెహర్ రైస్ మిల్లు సమీపంలో, టీచర్స్ కాలనీ వద్ద గుంటలు ఏర్పడి రాళ్లు పైకి లేచి ఉండటం వల్ల వాహనదారులు ప్రమాదాలు గురవుతున్నారు. గతంలో ఆర్టిసి బస్సు ఈ సమీపంలో బోల్తా కొట్టిన సంఘటనలు ఉన్నాయి. నడకుదురు వంతెన వద్ద ఏర్పడిన పెద్ద గొయ్యి వాహనదారులకు నరకం చూపిస్తుంది.

మెరిట్ విద్యార్థినికి ప్రోత్సాహక నగదు

ప్రజాశక్తి-ఉయ్యూరు : లక్ష్యాన్ని నిర్దేశించుకుని కషి, పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తలితండ్రులు, విద్యనేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని గండిగుం ట అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు కంచర్ల గంగాధరరావు (బాబ్జి) అన్నారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని ఇంజనీరింగ్ చదువుతున్న గాయత్రీదుర్గకు మెరిట్ ప్రోత్సాహక బహుమతిగా గంగాధరరావు, గంగాభవాని దంపతులు రూ. 10వేలు నగ దు అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అందజేశారు. పట్టు దలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు. ఉయ్యూ రు ప్రభుత్వ వైద్యశాల అభివద్ధి కమిటీ మాజీ చైర్మన్ మండవ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రోత్సాహక నగదు
బహుమతి అందజేస్తున్న దృశ్యం

రోడ్డుపైనే డ్రైనేజీ నీరు

- వర్షాలతో ఇస్లాంపేట వాసులకు కష్టాలు



రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పోలీస్ స్టేషన్ వెనుక ఇస్లాం పేటలో డ్రైనేజీలు పుడుకుపోయాయి. వర్షపు నీరు వెళ్లకుండా రోడ్డుపైనే మురుగు చేరడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు రోజులుగా వర్షం నీటిలో డ్రైనేజీ వాటర్ కలిసిపోవడంతో రోగాలు వస్తాయని జనం ఆందోళన చెందుతున్నారు. దోమలతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీలు పూడుపోయినా ఏ ఒక్క అధికారి గాని పట్టించుకో వట్లేదని జనాలు మండిపడుతున్నారు. పోలీస్ స్టేషన్ వెనుక చెత్తాచెదారం నిండిపోయి తీవ్రదుర్గంధం వెదజల్లుతోంది. పందులు స్వైర విహారం చేస్తున్నాయి. డయేరియా, మలేరియా, డెంగ్యూ వస్తుందని భయపడుతున్నారు. మురుగు కాలువలో పుడికలు తీయించి దోమలు, వ్యాధులు భారీ నుండి కాపాడాలని నివాసితులు కోరుతున్నారు.



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గుడివాడ : ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరం ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్ ఎదురుగా ఉన్న గంగా గ్రాండియర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కర్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు చిన్నిరామ సత్యనారాయణ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గోకవరపు సునీల్, చక్క చెన్నకేశవరావులు పాల్గొని నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకరం చేయించారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా బెజవాడ బాజేశ్వ రరావు, ప్రధాన కార్యదర్శిగా కోపూరి రవికిరణ్, కోశాధికారిగా విస్సంశెట్టి పవన్‌ఆదిత్య, ఉపాధ్యక్షులుగా పైడి గోపాలకృష్ణమూర్తి, జవ్వాజి పవన్‌కుమార్, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను పలువురు సంఘ పెద్దలు అభినందించారు.

వర్షాలకు దెబ్బతిన్న కూరగాయల తోటలు

- పెరిగిన ధరలతో ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి-గన్నవరం : వర్షాల ప్రభావం కూరగాయ ధరలపై పడింది. నానుడి వర్షంతో కూరగాయ తోటలు దెబ్బతిన్నాయి. దీంతో గన్నవరం మార్కెట్లో కూరగాయల ధరలు మోత మోగిస్తుండటంతో జనాలు కంగారు పడుతున్నారు. చిక్కుడు , పచ్చిమిర్చి, కొత్తిమీర ఎన్నడూ లేని విధంగా పెరిగాయని అంటున్నారు. కూరగాయలను దిగుమతి చేసుకోవడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాట కిలో రూ.60, వచ్చిమిర్చి కేజీ 200, కొత్తిమీర కట్ట రూ.30, బెండకాయ 50, వంకాయ 60, దోసకాయ 50 ధరలు పలుకుతున్నాయి. దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. టమాటాలు కడవ, మైసూర్, అనంతపురం నుంచి వస్తుంటాయని, అక్కడ వంట దెబ్బతినడంతో దిగుమతి లేకుండా పోయిందని వ్యాపారులు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి విజయవాడకు వస్తుండగా, అక్కడ నుంచి తాము తెచ్చుకుని విక్రయిస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నుంచి టమాటా వస్తుంది. విజయవాడ మార్కెట్లో రేట్లు పెరగడంతో గన్నవరం లో పెంచాల్సి వస్తుందని చెబుతున్నారు. పచ్చి మిర్చి రేటు గత నెల రోజుల నుంచి పెరుగుతూనే ఉంటుంది. హెూటళ్లలో వచ్చిమిర్చి చెట్నీ చేయడం మానేసి ఎండుమిచ్చితో చట్నీ చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొత్తిమీర కట్ట ధర కూడా అమాంతం పెరిగిపోవడంతో దానికి కొనడానికి జనాలు ఆలోచిస్తున్నారు. గన్నవరం మండలంలోని మెట్ట గ్రామాలైన పురుషోత్తపట్నం, వెంకటనరసింహాపురం, కేసరపల్లి, బిబిగూడెం, గోపవరపుగూడెంఏరియాలో టమాట, బెండ సాగు చేస్తారు. ఈఏదాడి గన్నవరం నుంచే కూరగాయలు అందుబాటులోకి వస్తున్నాయి. రేట్లు తగ్గుతాయని ఆశిస్తున్న వారికి నిరాసే మిగిలింది. వర్షాలకు తోటలు దెబ్బతినడంతో ధరలు తగ్గలేదు. పచ్చిమిర్చి హనుమాన్ జంక్షన్ ప్రాంతాల్లో వివరీతంగా వేసారని, మరో పదిరోజుల్లో మార్కెట్లోకి వస్తుందని వ్యాపారులు తెలి పారు. మిర్చి అందుబాటులోకి వస్తే రేట్లు తగ్గుతాయని అంటున్నారు. ఏదేమైనా ప్రస్తుతం కూరగాయల ధరలు జనాల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పాలి.



హెల్త్ యూనిట్‌కి శంకుస్థాపన

ప్రజాశక్తి-పెడన : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పబ్లిక్ హెల్త్ యూనిట్‌కు స్థానిక శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదివారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘ హెల్త్ గ్రాండ్ నుంచి 50 లక్షలతో ఈ భవనాలను నిర్మించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెటా వెరిఫైడ్ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : : ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో బిజినెస్‌ల కోసం కోసం మెటా వెరిఫైడ్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను పరిచయం చేస్తున్నట్లు సంస్థ బిజినెస్ హెడ్ ఈశ్వర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.. వ్యాపారాలు తమ యాప్‌లలో తమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి మెటా అత్యంత విలువైన సబ్‌స్క్రిప్షన్ టూల్‌కిట్‌ను ఎలా అందించగలదో తెలుసుకోవడానికి కంపెనీ గత సంవత్సరం వ్యాపారాల కోసం మెటా వెరిఫైడ్‌ని చిన్న పరీక్షను పరిచయం చేసింది అన్నారు.. ఈ ఏడాది ప్రారంభంలో, మెటా కూడా ప్రారంభ పరీక్షను ఒక సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ నుంచి నాలుగుకి విస్తరిస్తున్నట్లు తెలిపారు... ఈ వెరిఫైడ్ బిజినెస్ ఆఫర్‌లో వెరిఫైడ్ బ్యాడ్జ్‌తో పాటు మెరుగుపరచిన ఖాతా మద్దతు, నకిలీ వ్యక్తుల నుంచి రక్షణ, డిస్కవరీ, కనెక్షన్‌కి మద్దతిచ్చే అదనపు ఫీచర్లు ఉన్నాయి అని తెలిపారు. ఈ ఫీచర్‌లన్నీ కలిసి మెటా యాప్‌లలో అనేక రకాల వ్యాపార అవసరాలు, కార్యకలాపాలను వద్ధి చేస్తూ, మద్దతునిచ్చే అవకాశాన్ని వ్యాపారాలకు అందిస్తాయని తెలిపారు.



ముగిసిన ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో నిర్వహించిన శాకంబరీ దేవి ఉత్సవాలు ఆదివారం పూర్ణాహుతితో ముగిశాయి. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున దేవస్థానంలో శాకంబరీ దేవి ఉత్సవాల్లో మూడో రోజు (చివరి రోజు) ఉదయం ఆలయ వైదిక సిబ్బందిచే పలు కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు దంపతులు పాల్గొన్నారు. పూర్ణాహుతి సమర్పించడంతో అమ్మవారి శాకంబరీ దేవి ఉత్సవాలు విజయవంతంగా ముగిసినట్లు ఇఒ, వైదిక కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానంలో శాకంబరీ దేవి ఉత్సవాలు మూడో రోజు కూడా గర్భాలయం, అంతరాలయం, ప్రధానాలయం, ఉపాలయం, ఆలయ ప్రాంగణం అన్ని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరించినట్లు తెలిపారు. శాకంబరీ దేవి ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు యాత్రికులందరికీ కదంబం ప్రసాదంగా పంచిపెట్టినట్లు తెలిపారు.

శాకంబరీగా తిరుపతమ్మ

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ సహా దేవతా మూర్తులు శాకాంబరీ అలంకరణలో ఆదివారం యాత్రికులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలతో పాటు అమ్మవారు, పరివార దేవతామూర్తులను వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కర్ల నాగ శేషు, ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి తిరుపతమ్మ సేవ సమితి వారు, పలువురు దాతలు అందించిన సహాయ సహకారాలతో ఈ కార్యక్రమలు నిర్వహించినట్లు ఆలయ డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసరావు, యాత్రికులు పాల్గొన్నారు. వాతావరణం సక్రమంగా లేనందున వర్షాలు కారణంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించడం లేదని యాత్రికులు, ప్రజలు సహకరించాలని కోరారు.

బాధితులకు సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వర్షాల వల్ల ఇబ్బందులు పడిన పశ్చిమ నియోజకవర్గ ప్రాంతంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సహాయం చేశారు. నియోజకవర్గ పరిధిలో 52వ డివిజన్‌లోని ఆకుల వారి వీధిలో నివసించే షేక్ రెహానా, షేక్ ఇమామిలకు చెందిన ఇంటి గోడ పాక్షికంగా కూలడం కొంత మేర నష్టం వాటిల్లడంతో బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం దృష్టికి తమ సమస్యను తీసుకువచ్చారు. బాధిత కుటుంబాలకు షేక్ రెహానాకు రూ.15 వేలు, షేక్ ఇమామి కుటుంబానికి రూ.5 వేలు చొప్పున ఎంఎల్‌ఎ ఆదివారం సాయమందించారు. బాధిత కుటుంబాలు నివసించే ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అసిస్టెంట్ లైన్‌మెన్ల వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ అందరికీ ఎపిఎస్‌ఇబి సర్వీస్ రెగ్యులేషన్స్ వర్తింపచేసి అసిస్టెంట్ లైన్‌మెన్ ప్రమోషన్స్‌ను కల్పించే



విధంగా చేయాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణా రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో శాసన సభ్యులు గద్దె రామమోహన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎన్.సి.హెచ్. శ్రీనివాస్, రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో 2019 అక్టోబరు 2వ తేదీన 7329 మంది ఎనర్జీ అసిస్టెంట్ (జెఎల్‌ఎం గ్రేడ్ -2) లుగా విద్యుత్ శాఖ నోటిఫికేషన్ ద్వారా నియమించబడ్డారన్నారు. సంస్థలో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ రెగ్యులర్ ఉద్యోగులు నిర్వర్తించే అన్ని విధులను తాము కూడా నిర్వహిస్తూ వినియోగదరులకు మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. రానున్న శాసన సభ సమావేశలలో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరారు.

డ్రెయినేజీ వ్యవస్థను పునరుద్ధరించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ - రాణిగారితోటలో నిరసన



ప్రజాశక్తి - విజయవాడ : రాణిగారితోటలో రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయినప్పటి నుండి తారకరామానగర్, భూపేష్ గుప్తా నగర్ ప్రాంతాల్లో డ్రైనేజి మురుగు నీటిలో ప్రజలు మగ్గుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. ఆదివారం మున్సిపల్, కార్పొరేషన్ అధికారులు డిఇ, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు స్థానిక సమస్యను ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీకి పైనుండి వరద నీరు చేరుతుందని, ఇంకా గేట్లు ఎత్తిన పరిస్థితి లేదని అన్నారు. కృష్ణా నది వరద రాకపోయినా దిగువ ప్రాంతంలో ఉన్న తారకరామానగర్లో ప్రజానీకం డ్రైనేజి నీటి వరదల్లో మురుగు నీటిలో రెండు నెలలుగా అల్లాడిపోతున్నారన్నారు. ఈ వారం రోజుల్లో అది మరింత పెరిగిపోయిందన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగేపుడే అవుట్ ఫాల్ డ్రైనేజి నిర్మాణం కూడా పూర్తిచేయాన్నారు. అప్పుడు ఈ ప్రాంత మురుగు నీరు ఓపెన్ డ్రైనేజి ద్వారా అవుట్ ఫాల్ డ్రైనేజి నుండి భూపేష్ గుప్తా నగర్ సంపులో కలిసేదని అన్నారు. కానీ వాల్ కట్టిన సందర్భంలో డ్రైనేజి నిర్మించడం గురించి ఆలోచించలేదన్నారు. ఇప్పుడైనా మురుగు నీరు వెనక్కు వస్తుందని, రోగాలు ప్రబలే అవకాశం ఉందని గానీ ప్రజాప్రతినిధులకు ఆలోచన లేదన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం తర్వాత ఔట్ ఫాల్ డ్రైనేజి నిర్మించాల్సి ఉందన్నారు. ఇంకా 0.7 కిలోమీటర్ల మేర కట్టాలని, కాంట్రాక్టర్లు, ప్రభుత్వానికి మధ్య ఇబ్బందులు ప్రజలకు తీవ్ర నష్టం చేకూరుస్తున్నాయన్నారు. భూపేష్ గుప్తా నగర్ కచ్చా డ్రైనేజిగా ఉన్నదాన్ని డ్రైనేజి నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు పి.కృష్ణ, నగర కమిటీ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, స్థానిక నాయకులు వై.కృష్ణ, కందుకూరి వెంకటేశ్వరరావు, కోటిరెడ్డి, ఆదాము, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్. 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో తుప్పుపట్టి పాడైపోయిన విద్యుత్ స్థంబాలు మార్చాలని, ఇళ్ళ మీద వున్న విద్యుత్ వైర్లు తొలగించాలి కోరారు. లూజుగా వున్న విద్యుత్ వైర్లు సరి చేయాలరి, ట్రాన్స్‌ఫార్మర్ లోడు పెంచాలని, విద్యుత్ సరఫరాకు ఆటంకం కల్గించే చెట్టు కొమ్మలు తొలగించాలని కోరారు. పైన పేర్కొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎఇ హామీ ఇచ్చినట్లు సత్యబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో

వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సత్యబాబు



సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి కార్పొరేటర్ బోయి సత్యబాబు. నగర కమిటీ సభ్యులు పి.రాజు, నాయకులు జి.నాగరాజు, యస్‌డి బాషా తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో బాలిక అదృశ్యం


ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ శివారు పాయకాపురం రాధానగర్‌లో ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని అదృశ్యమైంది. రాధానగర్‌లోని బాలిక వసతి గృహంలో ఉండాల్సిన తమ కుమార్తె అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆదివారం నున్న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంనకు చెందిన ప్రభుత్వ బాలిక లక్ష్మీ వసతి గృహంలో ఉంటూ ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతోంది. బాలిక అదృశ్యంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన ఐద్వా, ఎస్ఎఫ్ఐ నేతలు

బాలిక అదృశ్యం విషయాన్ని తెలుసుకున్న ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, నాయకులు ఝాన్సీ, సత్య, పిచ్చమ్మ, అమ్ములు, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వరరావు, ధ్వలిత, కుమారస్వామి తదితరులు వసతి గృహానికి వెళ్లి పరిశీలించారు. పోలీసులను కలిసి బాలిక అదృశ్యంపై దర్యాప్తును ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. పలు మహిళా, విద్యార్థి సంఘాల నేతలు కూడా వసతి గృహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలను అందించేందుకుగాను జన విజ్ఞాన వేదిక, ప్రజా ఆరోగ్య వేదిక సంయుక్తంగా ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ గోపాళం శివన్నారాయణ ఆధ్వర్యంలో పాయకాపురంలోని లహరి విద్యా మందిర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా షుగర్, బిపి, ఫిట్స్, పక్షవాతం వ్యాధులకు రోగులను పరీక్షించిన వైద్యులు రెండు నెలలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ చేకూరి మురళి, డాక్టర్ బి.శ్రీహర్ష వైద్య విద్యార్థులు పాల్గొని సుమారు 250 మందికి వైద్య సేవలను అందచేశారు. ఈ వైద్య శిబిరాన్ని



పరీక్షలు చేయించుకుంటున్న దృశ్యం

ప్రజాఆరోగ్య వేదికకు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్‌ప్రకాష్, జన విజ్ఞాన వేదిక విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి వెలగా శ్రీనివాస్, బోయి రవికుమార్, లీలా సుందరి, విజితా రాణి పర్యవేక్షించారు.

పంట నష్టం నివారణకు ఇన్సూరెన్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పంటలకు రక్షణ అందించేందుకుగానూ, నష్ట నివారణ పొందేందుకుగానూ క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని సంస్థ ప్రతినిధి కె.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కోసం తమ పంట బీమా ఉత్పత్తి అయిన సుకృతిని కొనుగోలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేస్తుందని, ఈ ఆధునీకరణలు మరింత సామర్థ్యాన్ని తీసుకురావడంతో పాటుగా తమ ఖరీఫ్ పంటను ప్రమాదాల నుండి రక్షించుకోవడానికి మంచి అవకాశం ఉంటుందని అన్నారు. ధర, పూచీకత్తు, నిరంతర వ్యవసాయ, పర్యవేక్షణ, వేగవంతమైన క్లెయిమ్‌ల పరిష్కారం కోసం క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.



దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పౌర్ణమి సందర్భంగా ఆదివారం దుర్గమ్మ గిరి ప్రదక్షిణ నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యముల నడుమ ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బందిచే ఆదివారం ఆలయ ఈవో కె.ఎస్.రామారావు గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు.

వేణుగోపాలుని మాస కళ్యాణం

ప్రజాశక్తి - గంపలగూడెం : నెమలి శ్రీ వేణుగోపాలస్వామి మాస కల్యాణం ఘనంగా జరిగినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో 12 మంది దంపతులు పీఠలపై కూర్చున్నారు.

డివైడర్ పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేటలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో రెడ్డిగూడెం వెళ్లే టర్నింగ్‌లో ప్రభుత్వం నిర్మించిన డివైడర్‌ను కొందరి ప్రయోజనాల కోసం కొన్ని రోజుల క్రితం పగల కొట్టినట్లుగా తెలుస్తోంది. దీనికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ కోరారు. డివైడర్ సమీపంలోఉన్న పోలీస్ సిబ్బంది గానీ, రెవెన్యూ సిబ్బంది, ఆర్అండ్‌బి అధికారులు పగులగొట్టిన వారిపై ఈ నాటికీ చర్యలు ఎందుకు తీసుకోలేదని హరినాథ్ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తిరిగి డివైడర్ పునరుద్ధరించి పగులగొట్టిన వారిపై తగుచర్యలు చేపట్టాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగ్గయ్యపేట: అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో మృతిచెందిన అర్జున్‌రావు చిత్రపటానికి ఆదివారం పలువురు నివాళులర్పించారు. వైసిపి నియోజకవర్గ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ పూల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య జన్మదిన సందర్భంగా పట్టణంలోని విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, యువనాయకుడు శ్రీరాం సిద్ధు, పట్టణ టీడీపీ టౌన్ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, 22వ వార్డ్ కౌన్సిలర్ గొట్టె నాగరాజు, నీలం శివ, కావేటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలకు వ్యతిరేకంగా విశాల వేదికలు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్రంలో ఎన్డిఎ భాగస్వామ్య పక్షాలకు మెజారిటీ ప్రభుత్వం ఏర్పడినట్లయితే భారత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలుపరిచే వారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం ఉయ్యూరులోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ కృష్ణాజిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ముగిసి నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంస్కరణలకు వ్యతిరేకంగా అన్ని ప్రజా సంఘాలతో విశాల వేదికలు ఏర్పాటు చేయాలని అన్నారు. వరి నాట్లు వేస్తున్న ఈ ముమ్మడి తరుణంలో పెట్టుబడి సాయం కింద రైతులకు ఇస్తానన్న20 వేల సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అన్నారు. కౌలు రైతులకు భూ యజమాని సంతకం పరిగణలోకి తీసుకోకుండా పెట్టుబడి సాయం అందించాలని ఆయన కోరారు. భూ సమస్యలు, అసైన్డ్ చట్టం, ఉపాధి, అసంఘటిత కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. నిరుద్యోగం ధరల పెరుగుదల



సమావేశానికి హాజరైన కార్యకర్తలు, నాయకులు

అవినీతి నిర్బంధం అభివృద్ధి ఉంటూ పడటం అనేక సవాళ్ల మన ముందున్నాయని ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో లౌకిక భావాలు కలిగిన అన్ని ప్రజా సంఘాలతో కలిసి పోరాడాలని జిల్లా కార్యదర్శి వై నరసింహారావు జిల్లా నివేదికలో ప్రస్తావించారు. కే శివ నాగేంద్రం, పి. ధనశ్రీ, దీక్ష కార్యవర్గంగా ఉన్న ఈ సమావేశంలో మొదటిగా సీనియర్ నాయకులు కొడాలి శర్మ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కమిటీ సభ్యులు అన్ని ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మండల అధ్యక్ష కార్యదర్శులు శాఖల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు : ప్రజా సమస్యలపై ఐక్య కార్యచరణ, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక సంస్కరణలకు వ్యతిరేకంగా అన్ని ప్రజా సంఘాలతో విశాల వేదికలు నిర్మించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్వేత పత్రాలపై రౌండ్ టేబుల్స్‌లో చర్చించి ప్రకటించిన విధానాలను ప్రచారం చేయడం, భూ సమస్యలు, అసైన్డ్ చట్టం, ఉపాధి, కౌలు, అసంఘటిత కార్మిక సమస్యలపై కృషి కొనసాగించడం, సభ్యత్వ క్యాంపెయిన్ పూర్తి చేయడం, ఉద్యమాల ద్వారా సమీకరించిన ప్రజానీకాన్ని సంఘటితం చేసుకోవడం, పార్టీ మండల కమిటీలు, ప్రజా రంగాల జిల్లా నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించాలి.



ఉయ్యూరు ప్రధాన సెంటర్లో ఆర్‌అండ్ స్థలంలో బోరు వేస్తున్న భవన యజమాని

ప్రభుత్వ స్థలంలో బోరు పంపు నిర్మాణం

- చర్యలకు అధికారుల మీనమేషాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ప్రధాన సెంటర్, రింగ్ సర్కిల్ సమీపాన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఓభవన యజమాని బోరు పంపు నిర్మాణం చేపట్టారు. ఆర్అండ్బి రోడ్డులో పెద్ద గోతులు తవ్వి, మెయిన్ డ్రైన్ ఆనుకుని ప్రభుత్వ స్థలంలో బోరు ఓభవన యజమాని యథేచ్ఛగా బోరు పంపు పనులు మూడురోజులుగా చేస్తున్నా ఆర్అండ్ బి , నగరపంచాయతీ అధికారులు ఆపేందుకు చర్యలు చేపట్టకుండా మేము కాదంటే మేము కాదని ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. షాపింగ్‌కు అద్దెకిచ్చే భననం ముందు ప్రభుత్వ స్థలంలో బోరు పంపు వేస్తున్నారని ఆర్అండ్బి, నగరపంచాయతీ అధికారుల కు తెలియ పరచినా పట్టించుకున్న వారు లేరన్న ఆరోపణలు విన వస్తున్నాయి. ఇరు శాఖల అధికారులు మొక్కుబడిగా చూసివెళ్లి చర్యలు తీసుకోపోవడం పట్ల అనుమానా లు వ్యక్తమవ ుతున్నాయి. భవన యజమాని పెద్ద వ్యాపారవేత్త. పలు భవనాలు కలి గిఉండగా పలుకుబడి ఉపయోగించి ఉంటాడని అందువల్లనే అధికారులు చూసి చూ డనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

శిథిలావస్థలో కమ్యూనిటీ హాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం యస్సి కాలనీ దళితులకు చెందిన అంబేద్కర్ హాలు శిథిలావస్థకు చేరింది. వర్షం పడితే నీరు నిలిచిపోయి స్లాబు కారిపోతుంది. దాతలు విరాళాలతో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు కాలిపోతున్నాయి. గతంలో ప్రభుత్వం 50 లక్షలతో అంబేద్కర్ హాలు ను నిర్మించింది. చిన్నపాటి మరమ్మత్తులు చేయని కారణంగా స్లాబ్ దెబ్బతింది. గోడలు పగుళ్లు ఇచ్చాయి. దీంతో శిథిలావస్థకు చేరుతుందని స్థానికులు చెప్పారు. దళిత కాలనీలోని ప్రజలకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుంది. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్ లు చేసుకోవడానికి ఉపయోగపడుతోంది. అలాంటి కమ్యూనిటీ హాల్ కు మర్మతులు చెయ్యకపోతే కుప్ప కూలుతుందని అంటున్నారు. హాల్ పైన వున్న చెట్లు ఆకులతో డ్రైన్ హెూల్ మూసుకొని పోవడం వలన నీరు ఆగిపోతుంది. గన్నవరం పంచాయతీ అధికారులు ఏళ్ళు గడిచిన చెట్ల కొమ్మలు నరికించడం



కారుతున్న కమ్యూనిటీ హాల్

లేదు. ఎస్సి కాలనీ వాసులు పంచాయతీ అధికారుల దగ్గర వెళ్లి ఎన్ని సార్లు అడిగినా పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఇప్పటికైనా దళితులకు ఉపయోగ పడుతున్న కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బెల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసు ప్రాంగణంలో జరిగిన మెగా రక్తదాన శిబిరం కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణుకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నమెంటు హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డా. భానుమూర్తి మాట్లాడతూ రక్త దానం విషయంలో చాలా మందికి అపోహలు ఉన్నాయని కానీ అవన్నీ నిజం కాదని అన్నారు. డా పావని మాట్లాడుతూ మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని చెప్పారు. సుమారు 50 మందికి పైగా తమ రక్తాన్ని దానం చేయగా అందులో సుమారు 25 మంది యువకులు బందరు మండలం పిల్లారిశెట్టిపాలెం గ్రామానికి చెందిన వారు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో కొట్టే వెంకట్రావు, జనసేన యువ నాయకులు కొరియర్ శ్రీను, మైత్రీ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అంధకారంలో ఎన్‌టిఆర్ కాలనీ

ప్రజాశక్తిగన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం జాతీయ రహదారి ఆంజనేయ గుడి వద్ద ఉన్న మర్లపాలెం రోడ్లోని యన్‌టిఆర్ కాలనీ గత కొన్ని రోజులనుండి విద్యుత్ దీపాలు వెలుగక అంధకారంలో ఉంది. చీకటి పడితే ఆ రోడ్డులో నడిచేందుకు నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేలాది రూపాయలు ఇంటి పన్నులుగా చెల్లిస్తున్న పంచాయతీ అధికారులు కనీసం వీధిలైట్లు వేయడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డులో ఐదు అపార్ట్మెంట్ల భవన సముదాయాలు ఉన్నాయి. 300 కుటుంబాలు ఉంటున్నాయి. వీధిలైట్లు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. రోడ్డుపైకి పాములు వస్తున్నాయని చెబుతున్నారు. ఈ విషయం గ్రామ పంచాయితీ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ వెలుగు లేకపోయే సరికి మట్టి రోడ్డు పై ఉన్న గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా యన్‌టిఆర్ కాలనీలో అధికా రులు విద్యుత్ పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.



లైట్లు వెలగకపోవడంతో చీకట్లు నెలకొన్న దృశ్యం

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

సూపర్ మార్కెట్లలో రాయితీ కౌంటర్ల ఏర్పాటు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ధరల స్థిరీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ మార్కెట్లలో కూడా నాణ్యమైన కంది పప్పు, బియ్యం విక్రయాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు మచిలీపట్నం తహశీల్దార్ కె విజయ్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశవాలి కంది పప్పు కేజీ రూ.160లకు, సోనా మసూరి బియ్యం కేజీ రూ.48, సోనా మసూరి స్టీమ్డ్ బియ్యం కేజి రూ.49లకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. డీమార్ట్, విశాల్ మార్ట్, రిలయన్స్ మార్ట్, వాణిశ్రీ జనరల్ స్టోర్స్, ఎస్ ఆర్ జనరల్ స్టోర్ లో ఈ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే రైతుబజార్ లో ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 5.3 టన్నుల బియ్యం, 2.3 టన్నుల కంది పప్పు విక్రయాలు జరిగాయన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ డిటి శభాన్‌బి, ఆర్ఐ యాకోబు పాల్గొన్నారు.



ఎంఎల్ఏకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

కొండాలమ్మను దర్శించుకున్న ఎంఎల్ఏ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం శాకాంబరి అలంకారంతో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకముల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకాంబరి అలంకార దర్శమిచ్చారు. సుదూర ప్రాంతాల నుండి యాత్రికులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరావు, గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తెలుగుదేశ, తెలుగుదేశం, జనసేన, జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం అమ్మవారి యొక్క శేష వస్త్రలు, అమ్మవారి చిత్రపటంతో సత్కరించినట్లు తెలిపారు. అనంతరం గురు పౌర్ణ సందర్భంగా శ్రీ అమ్మవారి దేవస్థానం నందు చండీ హెూమం నిర్వహించారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో పట్టణంలోని పలు డ్రైన్లలు పూడికతీత పనులు చేయడం వల్ల గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలో ఎక్కడా నీరు నిల్వలేదని టిడిపి నాయకుడు పండ్రాజు సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక సత్యనారాయణపురం, కవిరాజకళా మందిరం వద్ద పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీలోని సిల్ట్ తొలగింపును టిడిపి నాయకుడు సాంబశివరావు, జనసేన నాయకులు పొలంకి సారథీలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలకాల్వ, సత్యనారాయణపురం, ఏలూరురోడ్డు, నలంద పాఠశాల, కవిరాజకళా మందిరం రోడ్డులోని డ్రైనేజీలలో మేటవేసుకుపోయిన సిల్ట్ తొలగించడం అభినందనీయమన్నారు.

శాకంబరీగా అలంకరణ

ప్రజాశక్తి - మైలవరం : వ్యాస పూర్ణిమ, ఆషాఢ మాస విశిష్టత సందర్భంగా మైలవరంలోని కోట మహాలక్ష్మమ్మ ఆలయంలోని అమ్మవారిని, ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ ఎస్‌వి.సుధాకర్ రావు, ఎస్వీఎన్ నివృతరావు పర్యవేక్షణలో శాకంబరీ మహోత్సవం సందర్భంగా ఆదివారం శాకంబరీ దేవిగా అలంకరించారు. అనంతరం సామూహిక లలితా పారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కలలోని ఆదివారం ఆషాఢ పౌర్ణమి సందర్భంగా అంకమ్మ విగ్రహానికి సమర్పించిన కూరగాయలు ఆకు కూరలతో ప్రత్యేకంగా అలంకరించారు. కూరగాయలు ఆకుకూరలతో అందంగా అలంకరించిన తోరణాలు ఆలయ ప్రాంగణాన్ని మరింత అందంగా మార్చాయి. శ్రీ అంకమ్మ తల్లి విగ్రహం శాకంబరి అలంకారంలో దర్శనమిచ్చింది.

మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - నందిగామ : రామిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు లగడపాటి వీరయ్య (83) మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్ క్యాప్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్, వైసిపి కనకపుడి భాస్కరరావు, తిరుపతమ్మ దేవస్థానం సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు, లగడపాటి జనార్ధనరావు, నల్లపు ఆదాం, కట్టా మరియన్న, రామ్ రెడ్డి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు.

యోగా గురువుకు సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సాయి అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో నిత్యం ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్న నేచర్ యోగా ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సీపీ రాష్ట్ర నాయకులు ముక్కపాటి సాయి శివాజీ రావు పాల్గొని యోగ గురువు కిలారి ప్రసాద్ ని దుశాలువా తో సత్కరించి పండ్లు ప్రదానం చేశారు, కార్యక్రమం లో యోగ గురువులు, సాధకులు పాల్గొన్నారు.

వాగును పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం అక్కపాలెం వెళ్లే రహదారి మధ్యలో ఉన్న వాగు ఉధృతిని ఎస్ఐ సత్యనారాయణ, తిరువూరు నగర పంచాయతీ కమీషనర్ లోవరాజుతో కలిసి ఆదివారం పరిశీలించారు. శుక్రవారం, శనివారం లోవెల్ బ్రిడ్జి పై నుండి వరద పొంగి ప్రవహించినప్పటికి ఆదివారం కొంత తగ్గుముఖం పట్టిందని కమీషనర్ ఎస్ఐకు తెలిపారు. ఎగువనున్న తెలంగాణ రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షానికి దిగువనున్న సరిహద్దు తిరువూరు మండలంలో వాగులు పొంగిపొర్లు తున్నం దున బ్రిడ్జి లు ప్రాంతాల్లో ప్రజల రాకపోకలను నిలుపు దల చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు :

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరాలం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మున్నేటి అవతల గల వసంత విహార్ గార్డెన్స్‌లో కలుసుకున్నారు. దాదాపు 33 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి వారి జీవిత విశేషాలను పంచుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారు. చిన్ననాటి కబుర్లు, అనాడు చేసిన అలరులు, ఆటలు గురించి గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. కొంతమంది యుఎస్ఎలో, మరికొంతమంది ఉపాధ్యాయులుగా వ్యాపారవేత్తగా స్థిరపడినవారు, సమాజానికి సేవ చేస్తున్న వారు కూడా ఉన్నారు. ఈ పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో అనాటి చదువు నేర్పిన గురువులు కారుమంచి వెంకట దుర్గారావు, చుంచు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.

తిరువూరులో భారీ వర్షం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు డివిజన్లో ఆదివారం ఉదయం నుంచి భారీ వర్షం కురిసింది. ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరువూరు మండలంలో 7.6 మిల్లీ మీటర్లు, ఎ.కొండూరు మండలంలో 4 మిల్లీమీటర్లు, గంపలగూడెం మండలంలో 3.4 మీ.మీ.విస్సన్నపేట మండలంలో 3.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తిరువూరు ఆర్డీవో కొత్తా మాధవి తెలిపారు.

మా మొర ఆలకించరూ...



సరళాదేవి ఆస్పత్రి ఎదురు రోడ్డులో నిలిచిన వరద నీరు

ప్రజాశక్తి - నందిగామ :

రోడ్డు పల్లం.... దానికి తోడు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే నీళ్ల నిలిచిపోతున్నాయి. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని సరళాదేవి హాస్పిటల్ ముందు బజారు (మాజీ వార్డ్ మస్తాన్ నెంబర్ బజార్) రోడ్డు పల్లంగా ఉండటంతో రోజులకొద్దీ వర్షపు నీరు నిలిచిపోతుంది. సిమెంట్ రోడ్డు పల్లంగా ఉండటం దానికి తోడు కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై చేరి రోజులకొద్దీ నిలిచిపోవటంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు భయంతోనే వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీరు, పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న ఎంపిపి హనుమంతరావు

ప్రజాశక్తి - నందిగామ : ఆరోగ్యం, మంచినీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నందిగామ ఎంపిపి ఆకుల హనుమంతరావు (రంగ) పేర్కొన్నారు. నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆకుల హనుమంతరావు (రంగ) అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖలకు సంబంధించిన పురోహితులు, అభివృద్ధి పనులను వివరించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సదుపాయం, డ్రైనేజీలు సరిగాలేదని దానికి మండల నిధులు కేటాయించాలని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వనాథ్, తహశీల్దారు సరస్వతి, జడ్పీటీసీ గాదెల బాబు, నందిగామ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అన్నం పిచ్చయ్య, ఇఒపిఆర్డి, ఎంపిటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ సాయి ప్రేమ మండలి వారి ఆధ్వర్యంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక కృష్ణవేణి క్లాత్ మార్కెట్లో ప్రత్యేకంగా షిర్డీ నాధుని కొలువుతీర్చి షిరిడిలో జరిగే సంప్రదాయం ప్రకారం ఉదయం కాకడ హారతితో మొదలు పెట్టి అనంతరం బాబా వారికి పంచామృతాలతో అభిషేకం, 58 మంది దంపతులతో సామూహికంగా శ్రీ సాయి సత్య వ్రతాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ నిర్వహించారు. నిర్వాహకులు బొండిలి ఖాజా సింగ్, సుంకర రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రేమ మండలి సభ్యులు కామరాజు హరీష్ కుమార్, చంద్రమౌళి, చంద్రమోహన్, పత్సి, కృష్ణవేణి క్లాత్ మార్కెట్ అధ్యక్షులు బచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గొల్లపూడి మహాత్మా గాంధీ హోల్‌సేల్ మార్కెట్ వారి ఆధ్వర్యంలో కాంప్లెక్సులోని సాయిబాబా గుడిలో గురు పౌర్ణమి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేష్ హజరై పూజలు చేసి వేలాది మందికి చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి హోల్‌సేల్ మార్కెట్ అధ్యక్షులు పడుమూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాసుల నారాయణ, కోశాధికారి నంబూరి సాంబశివరావు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. **నందిగామ :** అంబారుపేటలో శ్రీ సద్గురు బోధనంద స్వామి ఆశ్రమంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆశ్రమంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. **పెనుగంచిప్రోలు :** గురు పూర్ణిమ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని సాయి మందిరాలలో చెరువు కట్ట బజార్, మున్నేటి వెంబడి గల శ్రీ సాయి బాబా ఆలయాల్లో తెల్లవారు జామున నుండే అభిషేకాలు, హారతులు చేపట్టారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో వీటీపిఎస్ ఏ కాలనీ లోని సద్గురు సాయిబాబా దేవస్థానంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. కొండపల్లి హైవేలో ఉన్న షిర్డీ సాయి మందిరంలో ఉదయం హారతితో ప్రారంభమైంది. ఉదయం అభిషేకాలు ఆలయ ట్రస్టీ చైర్మన్ బొర్రా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో తెల్లవారుజాము నుంచి సాయిబాబాను యాత్రికులు దర్శించుకున్నారు.కళ్యాణ మండపంలో 5వేల మందికి అన్నదానం చేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కందుల విజయ్ కుమార్‌ను మందిర కమిటీ అధ్యక్షురాలు గూడపాటి మాణిక్యంబ, కోశాధికారి జూలూరు సురేష్, సభ్యులు అక్కినేని రాజారావు, జూలూరి రమణయ్య, గుర్రం అప్పారావు సత్కరించారు.

ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న అధికారి



జిల్లా వైద్యాధికారి పర్యటన

పెనుగంచిప్రోలు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుమ్మడిదూరులో కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా వ్యాధి బారిన కొంతమంది పడినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని తెలిపారు. ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఇందిర పర్యవేక్షణలో ఆ గ్రామంలో జరుగుతున్న నియంత్రణా కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాలు, మంచినీటి క్లోరినేషన్ నీటి నమూనాల పరీక్షలు తదితర చర్యలు స్వయంగా పర్యవేక్షించారు. కొత్త కేసులు ఏమి నమోదు కాలేదని, పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి చికిత్సలో ఉన్న రోగి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సిలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏమిడిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర, వైద్యాధికారులు డాక్టర్ ఇందిర డా.జె.నాగరాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీ పి.వీరభద్రరావు, హెల్త్ సూపర్వైజర్ ప్రదీప్, ఎంఎల్‌హెచ్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పూడిక తీత పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో రూ.18 లక్షలతో పట్టణంలో అన్ని ప్రధాన డ్రెయినేజీ కాలువల పూడిక తీత పనులను కొబ్బరికాయ కొట్టి ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. పట్టణంలో అన్ని ప్రధాన డ్రెయినేజీల సమస్యలు ఉన్న ప్రాంతాల్లో కాలువల పూడిక తీత కార్యక్రమంలో భాగంగా ఐదో వార్డ్ బాబు జగజీవన్ రామ్ బిల్డింగు వద్ద పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్కసారి కూడా కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టలేదన్నారు. పట్టణంలో మురుగు పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఇప్పటి వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు పట్టణం అంతటా ప్రబలకుండా ఉండడానికి ముందస్తుగానే అధికారులను అప్రమత్తం చేసి పూడిక తీత పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ ఇన్ చార్జ్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మీ, కమిషనర్ హేమమాలిని, మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - గంపలగూడెం : సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు మూడు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయబడుతుందని స్థానిక విద్యుత్ శాఖ ఏఈ జగదీష్ తెలిపారు. మండలంలోని కొనిజర్ల, నెమలి, ఉమ్మడి దేవరపల్లి గ్రామాల్లో పైన తెలిపిన సమయంల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయాలను తొలగించే, పని చేయనున్నట్లు వివరించారు. వినియోగదారులు గమనించాలని ఏఈ జగదీష్ కోరారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి - తిరువూరు : పోలీస్ కేసులు నమోదైన వారు సత్ప్రవర్తంతో మెలగాలని తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. క్షణికావేశంలో నేరాలకు పాల్పడిన వారు, ఉద్దేశ్యపూర్వకంగా ఇతరులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు పోలీస్ కేసులతో సతమతమవుతూ వారి కుటుంబ సభ్యులను సైతం ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. వారి ప్రవర్తన మార్చుకొని సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఎస్ఐ సూచించారు. కేసుల్లో ఉన్నవారు నేర ప్రవృత్తి కొనసాగితే కఠిన శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్-2 ఎస్ఐ సత్యనారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.జ్యోతిర్మయి కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ అధికారులు శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇబ్రహీంపట్నం మండల కృష్ణానది తీరాన లోతట్టు ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని స్థానిక ఎంపిటీసీ సభ్యులు ఇబ్రహీంపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి తేజ ఆదేశాల మేరకు తుమ్మలపాలెం గ్రామ జనసేన అధ్యక్షులు చెల్లు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మత్స్యకారుల కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఆటో స్టాండ్‌లు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ ఫ్లైఓవర్ కింద టిఎన్‌టియుసి అనుబంధ సంఘం కృష్ణవేణి ఆటో స్టాండ్ మరియు కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ ఆటో స్టాండ్లను ఆదివారం ప్రారంభించడం జరిగింది. టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహన్‌రావు అధ్యక్ష వహించగా ముఖ్య అతిథులుగా టియన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాం రాజు, టిడిపి యువ నాయకుడు కాంట్రేగుల రవీంద్ర టిఎన్‌టియుసి జెండాను గొట్టుముక్కల రఘురామరాజు ఆవిష్కరించారు. టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఆదిబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు హనుమంతరావు, ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు. బుద్దా వెంకన్న కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాం రాజు అధ్యక్షుడిగా వ్యవహరించగా మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ఇన్చార్జి బుద్దా వెంకన్న పాల్గొని మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గం టిఎన్‌టియుసి ఆటో స్టాండ్ల గౌరవ అధ్యక్షులుగా కాంట్రేగుల రవీంద్ర నియమితులయ్యారు. టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహన్‌రావు, టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు.

యాత్రికులతో ఆలయాలు కిటకిట



పెడనలో గ్రామ దేవత అయిన పైడమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



వీరమ్మ తల్లికి ఆషాడం చీరను సమర్పిస్తున్న మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి పెడన : గురుపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని దేవదాయ ధర్మాదాయ శాఖ దేవాలయాలతో పాటు పలు ఆలయాలు భక్తులతో ఆదివారం కిటకిటలాడాయి. వేకువ జాము నుంచే వేలాది మంది భక్తులు పట్టణ గ్రామ దేవత అయిన పైడమ్మ అమ్మవారి ఆలయం, శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, గంగా పార్వతి సమేత కాశీ విశ్వేశ్వర (శివాలయం) ఆలయం అలాగే పాతపేటలోని చిన్న పైడమ్మ అమ్మవారి ఆలయం, రామలక్ష్మి కాలనీ, కాపుల వీధిలోని సాయిబాబా ఆలయాలతో పాటు పలు ఆలయాలు భక్తులతో కిటికిటలాడాయి. ఆలయాల్లో భక్తులు దీప, ధూప నైవేద్యాలలు, నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. గ్రామ దేవత అయిన పైడమ్మ అమ్మవారిని గురు పౌర్ణమి పురస్కరించుకుని భక్తులకు నిజస్వరూప దర్శనం ఇచ్చారు. ఈ దర్శనానికి వేకువ జాము నుంచే పటణంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. అంతేకాకుండా శివాలయంలో సాయి సేవ సమితి ఆధ్వర్యంలో, రామలక్ష్మి కాలనీ భగత్ సింగ్ నగర్ లో వేంచేసి ఉన్న సాయిబాబా, కాపులు వీధిలోని సాయిబాబా ఆలయాల వద్ద ఆ ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భారీ అన్నసమరాధనలు నిర్వహించారు. పలు ఆలయాల ఈవో తిక్కిశెట్టి రామ్మోహనరావు పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వీరమ్మ తల్లికి మంత్రి ఆషాడమాస చీర సమర్పణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మతల్లి కరుణా కటాక్షాలు, దయతో రాష్ట్రం, ప్రజలకు మేలు జరగాలని గహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆషాడ మాసం, వ్యాసపూర్ణిమ పురస్కరిం చుకుని ఉయ్యూరులో వీరమ్మతల్లికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ కలసి ఆదివారం ఆషాడమాస సారె సమర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వీరమ్మతల్లి చల్లని దయ, సాయిబాబ ఆశీస్సులతో అందరూ సుఖసంతో షాలతో జీవించాలని ప్రార్థించామన్నారు. ఆలయ కమిటీ, టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఉయ్యూరు చైర్మన్ వల్లభ నేని సత్యనారాయణ, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.అలాగే శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో రాజ్యలక్ష్మి అమ్మవారికి శ్రీలలితా మహిళా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఆషా డ సారె సమర్పించారు. పసుపుకుంకుమ, చీరీ సారెలతో మహిళలు ఊరేగింపుగా తర లివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. ఈసందర్భంగా లలితా సహస్ర నామ పారా యణం చేసి విశేష పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి రొంపిచర్ల మురళి ప్రత్యే క పూజలుచేశారు. బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు చోడవరపు బాపిరాజు తదితరు లు పాల్గొని సేవలందించారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరంలో భక్తులు సాయి కీర్తనలను ఆలపించారు. అనంతరం మందిరం ఆవరణలో 2వేల మంది భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఎలమర్రు గ్రామంలోని శ్రీ షిరిడి సాయి మందిరంలో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ శివారు కప్తాన్‌పాలెంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు . ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు అయిన కొరపాటి కళ్యాణ్ ఆధ్వర్యంలో కప్తానుపాలెం సాయిబాబా సేవా సమితి సభ్యుల పర్యవేక్షణలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులకు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. **ప్రజాశక్తి-గుడివాడ :** పెదఎరుక పాడులోని శ్రీ షిరిడి సాయి మందిరంలో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా తెల్లవారుజాము నుండి స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 2వేల మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలం కేసరపల్లి దుర్గాపురం లో వేంచేసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఆలయ అర్చకులు ఐలూరు దుర్గాప్రసాద్ నేతత్వంలో బ్రాహ్మణ పరిషత్ గన్నవరం వారిచే మేళ తాళాలతో, కోలాటాలతో అమ్మవారికి ఆషాడసారె సమర్పించారు. మహిళా భక్తులు విరివిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు పన్యారం విష్ణుమూర్తి, కమిటీ సభ్యులు కప్పగంతు లక్ష్మణ శాస్త్రి, గోపరాజు సత్య పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య ఆలయంలో శాకంబరీ దేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఆలయ ట్రస్ట్ ఈ జాస్తి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సుహాసిని స్త్రీలు ఈ వేడుకలను నిర్వహించారు. కాసరనేని నాని, చిమట శ్రీనివాసరావు, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్ : మండలంలోని చిన్నకాకానిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కమిటీ సమావేశం కాజా శివశంకర్‌రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా వట్రం పూర్ణయ్య, అధ్యక్షులుగా మల్లవరపు అంబేద్కర్, కార్యదర్శిగా బుల్లా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గండికోట శ్రీదేవి, గండికోట సాంబయ్య, నంగనం వెంకట్రావు, సహాయ కార్యదర్శులుగా కె.శ్రీను, మల్లవరపు, శివలక్ష్మి, కోశాధికారిగా బి.రమేష్ ఎన్నికయ్యారు. సిఐటియు మండల కార్యదర్శి వి.దుర్గారావు, అధ్యక్షులు శివపార్వతి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం మండల కార్యదర్శులు కోటేశ్వరమ్మ, జి.బాబూవరప్రసాద్, కె.సాంబశివరావు మాట్లాడారు.

కవిత్వానికి మంచి బిగింపు అవసరం

ప్రజాశక్తి-గుంటూరు : కవిత్వానికి మంచి బిగింపు అవసరమని ప్రముఖ సాహితీ విశ్లేషకులు డాక్టర్ రావి రంగారావు అన్నారు. గుంటూరులో అమరావతి సాహితీ మిత్రులు ఆదివారం ఉదయం సర్వీస్ హెల్త్‌ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన సభలో ఆయన అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కవిత్వం ప్రజలకు చేరాలంటే కవిత్వానికి మంచి బిగింపు అవసరం అని చెప్పారు. సరళమైన వాక్యనిర్మాణం ఉండాలన్నారు. అవసరం లేని పదాలు, పాదాలు కవిత్వానికి బరువని చెప్పారు. ధ్వని, వ్యంగ్యం, చమత్కారం, సరికొత్త వర్ణనలతో జనరంజకంగా కవిత్వం ఉండాలన్నారు.

సామాజిక రక్షణ చట్టం చేయాలి



మహాసభలో మాట్లాడుతున్న ఎన్.భాస్కరయ్య

ప్రజాశక్తి-తాడేపల్లి : రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.భాస్కరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం బిసి సామాజిక వర్గానికి ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని కోరారు. ఆదివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో బొజ్జా సుబ్బారావు అధ్యక్షతన రజక వృత్తిదారుల సంఘం మంగళగిరి, తాడేపల్లి నగర మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రజకవృత్తిదారులు, ఉద్యోగ, కార్మిక, అపార్టుమెంట్ వృత్తిదారులు ఐక్యంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రజకులు శ్రమకు తగిన వేతనాలు అడిగిన సందర్భంలో అగ్రకుల పెత్తందారులు దాడులు, సాంఘిక బహిష్కరణలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్ల గ్రామాల్లో పనుల్లేక పట్టణ ప్రాంతాల్లో అపార్టుమెంట్ వాచ్‌మెన్, ఇస్త్రీ వారిగా జీవనోపాధి పొందు తున్నారన్నారు. ఇక్కడ కూడా యాజమాన్యాల నుండి అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలతో పాటు రజక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 50 ఏళ్లు నిండిన ప్రతి వృత్తిదార్లకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరారు. రజక అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్లు విధివిధానాలు రూపొందించి నిధులు మంజూరు చేయాలని కోరారు. లాండ్రీ వృత్తిదారులకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆదరణ పథకం ద్వారా వృత్తికి అవసరమైన పనిముట్లు నాణ్యమైన వాటిని అందించాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరి, తాడేపల్లి పరిధిలోని రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జా సుబ్బారావు మాట్లాడుతూ తాడేపల్లి పట్టణంలో నిర్మాణాల్లో ఉన్న చాకలి ఐలమ్మ రజక కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే లోకేష్ చొరవ చూపాలన్నారు. మహాసభ ముందుగా జిల్లా గౌరవాధ్యక్షులు ఈమని రామారావు జెండాను ఆవిష్కరించారు. అమరజీవి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటాలకు వి.వెంకటేశ్వరరావు, ఎన్.భాస్కరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నూతన కమిటీ : ఎపి రజక వృత్తిదారుల సంఘం మంగళగిరి, తాడేపల్లి నగర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్ష కార్యదర్శులుగా ఉండవల్లి పార్థసారథి, పాగోలు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులుగా ఎం.సుబ్బారావు, ఉపాధ్య క్షులుగా సుబ్బారావు, కె.యానాదిరావు, టి.ఆంజనేయ వరప్రసాద్, సహాయ కార్యదర్శులుగా గిరిరాజు, సాంబశివ రావు, డి.వెంకటేశ్వరరావు, కోశాధికారిగా టి.లక్ష్మీనారాయణ, మరో 13 మంది సభ్యులు ఎన్నికయ్యారు.



లోతట్టు ప్రాంతాల్లో పరిశీలిస్తున్న పాశం రామారావు

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని అధికారులను సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. పట్టణంలోని పోలకంపాడు పుష్కర కాలనీలో సిపిఎం నాయకులతో కలిసి ఆయన ఆదివారం పర్యటించారు. స్థానిక ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామారావు మాట్లాడుతూ నాలుగు రోజుల నుంచి కురుస్తున్న నానుడు వర్షాలకు పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయని చెప్పారు. అనేక కాలనీల్లో దారులన్నీ చిత్తడిచిత్తడిగా మారి వాహనాల రాకపోకలకు, ప్రజలు నడవడానికి వీల్లేకుండా ఉన్నాయని చెప్పారు. నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ఎమ్‌టిఎంసి అధికారులు వెంటనే క్లోరినేషన్ చేయాలని కోరారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఇంజిన్, మోటార్లు పెట్టి తోడించి బ్లీచింగ్, ఆయిల్ చల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడంతో పాటు పారిశుధ్యం అధ్వానంగా ఉన్న ప్రాంతాల్లో సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిచెట్లు తొలగించాలన్నారు. మురుగునీరు పారుదలకు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ఇళ్ల ముందుకు వస్తున్నాయని, వీటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలోని రామయ్య కాలనీ, ఇస్లాంపేట, పోతురాజుస్వామి గుడి, బోటుయార్డు తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయని, అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పుష్కరాలు సందర్భంగా ఇళ్లు తొలగించిన కార్మికులకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు తాడేపల్లిలో ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న పేదలకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలన్నారు. పరిశీలనలో సిపిఎం నాయకులు కె.కరుణాకరరావు, డివి భాస్కరరెడ్డి, కె.మేరి, కాళిదాసు పాల్గొన్నారు.

అలరించిన స్వరాలయ సౌరభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శాస్త్రీయ సంగీత పోటీలలో విజేతలుగా నిలిచిన అభ్యర్థులు దేశ కీర్తిని ఇనుమడిరపజేసే విద్వాంసులుగా కీర్తి గడిరచాలని ఏపీ జెన్కో ఎండి కేవీఎన్ చక్రధరరావు అన్నారు. జూన్ 9వ తేదిన శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నిర్వహించిన శాస్త్రీయ సంగీత (గాత్రం, సంగీత లయ వాయిద్య) పోటీలలో విజేత అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రామకోటి శ్రవణ సదన కళావేదికపై ఆదివారం బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా చక్రధర మాట్లడుతూ యోగశాస్త్రంలో సప్త చక్రాలు వలె స్వరాలు మానవ దేహంలో ప్రయాణిస్తాయని సంగీత శాస్త్రం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్, సమితి చైర్మన్ డాక్టర్ మన్నం గోపీచంద్ నేతత్వంలో వైస్ చైర్మన్ చిట్టా రామలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సీవీ రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత,నత్య కళాశాల ప్రిన్సిపల్ కష్ణవేణి, నగర ప్రముఖులు ఎంసీ దాసు తదితరులు పాల్గొన్నారు.

స్వరలయ తరంగంలో పారిజాతాలు:

విజేతలుగా బహుమతులందుకున్న అభ్యర్థులు వారి వారి సంగీత స్వరలయ ప్రదర్శనలతో సంగీత పరిమళాన్ని గుబాళింప చేశారు. ఆయుషి గాత్రం, కార్తీక మనస్విని గాత్రం, యోగ ప్రియ గాత్రం, సంస్కతి గాత్రం, రత్నాకర్ గాత్రం, సాయి శ్రీవాణి గాత్రం, లాస్య ప్రియ వయోలిన్, ఆయుషి వయోలిన్, దుర్గా సాహితి వయోలిన్, శ్రీ హర్ష, సంతోష్ ల వయోలిన్ ద్వయం, వనమాలి వేణువు, ఉమామహేశ్వరి వీణ, శ్రీనిధి వీణ, శివప్రియ, జయశ్రీ ల వీణాద్వయం, లక్ష్మీ అజయ్ మదంగం ప్రదర్శనలతో సంగీతజ్ఞుల హర్షద్వానాలందుకుంటూ వారి వారి కృషిని చాటుకున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

- సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలను సిపిఎం విస్తృత జిల్లా సమావేశంలో ఆమోదించారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా విస్తృత సమావేశం నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో డి.కాశీనాథ్ అధ్యక్షతన జరిగింది. పరిశ్రమల్లో తనిఖీలు నిరంతరం చేస్తూ, ప్రమాదాలు నివారించాలని, అల్ట్రాటెక్ ప్రమాదంపై న్యాయవిచారణ జరపాలని, వి.టి.పి.ఎస్. వరుస ప్రమాదాలపై విచారణ చేయించాలని పలు తీర్మానాలను ఆమోదించారు. కిడ్నీ సమస్య పరిష్కారానికి కృష్ణా నీటిని కుళాయిల ద్వారా అందించాలని, ఆస్పత్రి ఏర్పాటు, బాధితులకు రూ.5వేలు పింఛను, భూ సమస్య, పేదలకు పట్టాలివ్వాలని తీర్మానించారు. విజయవాడలో కొండలపై నివసిస్తున్న వారికి పట్టాలివ్వాలని, జిల్లాలో టిడ్కో ఇళ్ళు వెంటనే స్వాధీనం చేయాలని, బ్యాంకుల నోటీసులు ఉపసంహరించుకోవాలని తీర్మానించారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, కొండప్రాంతాల్లో మెట్లు, రిటైనింగ్ వాల్స్ మరమత్తులు చేయాలని, కౌలు కార్డులు ఇచ్చి, కౌలుదారులకు రుణాలు ఇవ్వాలని తీర్మానించారు. ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలని, చిరు ఉద్యోగులైన అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులను రాజకీయ కారణాలతో తొలగింపును నివారించాలని తీర్మానించారు.

సూపర్ సిక్స్ ఇతర హామీల అమలుకు నిర్దిష్ట చర్యలు అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వ వివక్షతపై టిడిపి, జనసేన గళం విప్పాలని మోడీ ప్రభుత్వ మతోన్మాద చర్యలను నిరసించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా బాబూరావు, డి.వి.కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వ కోరలు ప్రజలు పీకేశారని అయినా విద్వేష విధానాలు బిజెపి, మోడీ విడనాడలేదని, కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నాయని అన్నారు. టిడిపి, జనసేన బిజెపి కుట్రలను గమనించి రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడటానికి మతసామరస్యాన్ని రక్షించడానికి గళం విప్పాలన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. నాడు వైసిపి ప్రభుత్వ హయాంలో వలే నేడు కూటమి ప్రభుత్వంలో హింస, దౌర్జన్యాలు అణచివేత సాగకుండా ముఖ్యమంత్రి అడ్డుకట్ట వేయాలన్నారు. శాంతి భద్రతను కాపాడాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల న్నారు. పార్లమెంట్‌లోనూ దేశంలో బిజెపి మోడీ ప్రతిపక్షాలను అణిచివేస్తున్నా, వైసిపి నోరు మెదపకపోగా మోడీని బలపరుస్తుందన్నారు. అదే వైసిపి రాష్ట్రంలో నేడు ప్రజాస్వామ్య రక్షణ గురించి మాట్లాడటం వారి ద్వంధ్వ వైఖరిని నిదర్శనమన్నారు. గత నెలన్నర కాలంలో పరిశ్రమల్లోనూ, క్వారీల్లోనూ ప్రమాదాలకు కార్మికులు వివిధ మండలాల్లో పట్టణాల్లో డయేరియాతో సామాన్యులు బలయ్యారన్నారు. ఆస్తి పన్ను పెంపుదల, చెత్త పన్ను విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారం తగ్గింపుపై కూటమి ప్రభుత్వం స్పందించాలని, భారాలు తగ్గించాలన్నారు. కూలీలకు ఉపాధి హామీ పథకం బకాయిలు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ.కొండూరులో కిడ్నీ సమస్యలు, గృహ నిర్మాణం తదితర అనేక సమసయల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సిఆర్‌డిఎకి నిధులు కేటాయించి అమరావతిని, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని విజయవాడ వివిధ మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విజయవాడ మెట్రో ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటుకు విభజన చట్ట ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. రైల్వే శాఖ ద్వారా ఫ్లైఓవర్ అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నేతలు కె.శ్రీదేవి, పి.వి.ఆంజనేయులు, ఎన్.సిహెచ్. శ్రీనివాస్, కోట కళ్యాణ్, బోయి సత్యబాబు, ఎం.నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన నాయకులు



నెమలి ఆలయంలో పివి.చలం

ప్రజాశక్తి - గంపలగూడెం : జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.వి.చలం మండలంలోని నెమలి గ్రామంలో ఉన్న శ్రీ నెమలి వేణు గోపాలస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆదివారం చలం తన సతీమణి, ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ పి.జయలక్ష్మి హాజరయ్యారు. వీరికి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికింది. అనంతరం మిట్టగుట్ట, జమలాపురం ఆలయాలను సందర్శించారు. ఆ ఆలయాల్లో ఆలయ కమిటీలు వీరికి ఘన స్వాగతం పలికాయి.

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్.ఆర్.ఆర్. ఛారిటబుల్ ట్రస్టు, లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ సంయుక్తంగా స్థానికంగా ఉన్న త్రివేణి స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. అండర్ -11 బాల, బాలికలకు చెస్ సెలక్షన్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్ నందు బాలుర విభాగంలో 23 మంది క్రీడాకారులు, పాల్గొనగా ఐదు రౌండ్లుగా పోటీలను నిర్వహించారు. అలాగే బాలికల విభాగంలో 14 మంది క్రీడాకారులు పాల్గొనగా నాలుగు రౌండ్లుగా పోటీలను నిర్వహించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ సుమాన్ తెలిపారు. ఈటోర్నమెంట్‌లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 27, 28 తేదీలలో బీమరంలో జరుగనున్న అండర్ -11 బాల, బాలికల రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గుడివాడ ఛైర్మన్ వి.కృష్ణ కిషోర్, ప్రెసిడెంట్ వి.సతీష్‌భాబు, సెక్రటరీ వి.వేణుగోపాలస్వామి, ట్రెజరర్ టీవీఎస్ ప్రసాద్, పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. బాలుర విభాగంలో ఎం.కార్తికేయ, ఐదు పాయింట్లు సాధించి మొదటి స్థానం సాధించగా బి.వరుణ్ తేజ నాలుగు పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అలాగే బాలికల విభాగంలో వై.గుణశ్రీ నాలుగు పాయింట్లు సాధించి మొదటి స్థానం, టి.ప్రణీత మూడు పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం చెస్ మేనేజర్ ఆనంద్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

చెస్ విజేతలు శశాంక్, రిషిత

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడలోని గ్లోబల్ చెస్ అకాడమీలో జిల్లాస్థాయి అండర్ 11 బాల బాలికల చెస్ చాంపియన్షిప్‌లో అనగాని శశాంక్ నారాయణ రిషిత విజేతలుగా నిలిచారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పాలడుగు శిల్పా, డాక్టర్ జ్యోతి గుంటుపల్లి, ఫిరోజ్ బాషా డిప్యూటీ తహశీల్దార్ ఒంగోలు, సిఇఒ ఎక్సలెన్సీ ఇంటర్నేషనల్ సూర్య ఇఇ పోటీలకు అతిథులుగా వచ్చి గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్ బహూకరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి 60 మంది చిన్నారులు పాల్గొనగా బాలబాలికలకు వేర్వేరుగా 5 రౌండ్లు పాటు పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి రెండు స్థానాలకు నిలిచిన విజేతలను ఈ నెల 27,28 తేదీలలో భీమవరం జరిగే అండర్ 11 రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు, జిల్లా తరఫున ప్రాతినిధ్య వహిస్తారని తెలిపారు. **విజేతలు :** శశాంక్ 5/5 పాయింట్లతో ప్రథమ, రేవు తేజ వజ్రాక్స్ 4/5 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో 4/5 పాయింట్లతో ప్రథమ, సోనిక దేశెట్టి 4/5 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ కాసిం, మందుల రాజీవ్ తెలిపారు.



వంతెన నిర్మించండి మహా ప్రభో



ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణం హామీగానే మిగిలిపోయింది. వర్షాకాలంలో కంచికచర్ల వచ్చేందుకు వాగు దాటుతూ చిన్నారి మృతి చెంది నాలుగేళ్లు గడిచింది. ఏటా వర్షాకాలంలో ఏ చిన్నపాటి వర్షం కురిసినా, ఎగువ ప్రాంతం నుండి వచ్చే వరదకు చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగుకు వరద పోటెత్తుతుంది. చెవిటికల్లు వద్ద వాగు దాటేందుకు లోలెవల్ ఉంది. దీంతో ఈ రోడ్ దాటాలంటే వాగు నుండి రావాల్సిందే. వర్షాకాలంలో వాగుదాటటం కష్టంగా ఉంటుంది. 2020లో వర్షాకాలంలో వాగుకు వరద పోటెత్తి రోడ్డుపైనీరు ప్రవహించింది. ఆ సమయంలో గ్రామానికి చెందిన 9 ఏళ్ల చిన్నారి వాగు దాటుతూ ప్రమాదవశాత్తు కాలు ఆనక గల్లంతై మృతి చెందింది. మచ్చుకు ఇదొక ఉదాహరణ మాత్రమే. గతంలో ఎంతో మంది ఈ వాగులో గల్లంతయ్యారు. వరద వస్తే చెవిటికల్లుకు మూడు, నాలుగు రోజులు పాటు రాకపోకలు నిలిచిపోతాయి. చిన్నారి మృతి చెందిన సమయంలో వరద పరిశీలన చేసిన గత ప్రభుత్వంలో మంత్రులు, ఈ వాగుపై బ్రిడ్జ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. 4 ఏళ్ల పాటు గత ప్రభుత్వంలో బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టలేదు. ఏదో ఎన్నికలకు 6 నెలల ముందు బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇంతలో గత ప్రభుత్వం అధికారం కోల్పోయింది. నూతనంగా కొలువు తీరిన ప్రభుత్వమైనా లక్ష్మయ్య వాగు పై బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని పరిసర గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫిల్మ్ మేకింగ్, ఫొటోగ్రఫీలో కెనాన్ నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న కెనాన్ సంస్థ సరికొత్తగా ఇఒఎస్ఆర్, మార్క్ అనే రెండు కొత్త కెమేరాలను ఆవిష్కరించినట్లు సంస్థ మేనేజర్ ఎస్.ప్రసాద్ తెలిపారు. నగరంలోని కెనాన్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగంలో మార్గదర్శకలుగా, కెనాన విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు. ఇందులో భాగంగానే అద్భుతమైన ఫీచర్లు, మంచి కెమేరా పనితనం ఉండే విధంగా నూతన కెమెరాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. కొత్తగా విడుదల చేసిన ఈవోఎస్ఆర్ 5 మార్క్ కెమేరా 45 మెగా ఫిక్సెల్ బ్యాక్ ఇల్యూమినేటెడ్ స్టాక్ సెన్సార్ ప్రత్యేకత అన్నారు. యాక్సిలరేటెడ్ క్యాప్చర్ వంటి అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. వివరాలకు కెనాన్ స్టోర్‌లో సంప్రదించొచ్చని తెలిపారు.

కరాటేలో చిన్నారులకు పతకాలు

ప్రజాశక్తి - తిరువూరు : అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో తిరువూరు చిన్నారులు బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లోనీ కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో ఆదివారం అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ జరిగింది. భారతదేశం పాటు మూడు దేశాల నుండి కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల జూనియర్ విభాగంలో తిరువూరు విద్యార్థులు నోముల శ్రీ స్రాకృత్య, సింధు తలబడి బంగారు పతకాలు సాధించినట్లు కోచ్ ఎం.రేవంత్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో బాలికలు విజయం సాధించి తిరువూరు కీర్తి ప్రతిష్టలు తీసుకు రావటం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు.



పతకాలు సాధించిన చిన్నారులతో కోచ్‌లు

శిశువైద్యంలో భారత్ ఆదర్శం

జాతీయ సదస్సులో డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : శిశువైద్యంలో నూతన ఆవిష్కరణలతో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా మారుతోందని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ హోల్‌టైం డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల అన్నారు. ఆదివారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో 'నియోనటాల్ అండ్ పిడియాట్రిక్ ఎమర్జెన్సీస్ (ఎన్.ఎ.పి.ఇ.)' అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు దేశ వ్యాప్తంగా సుమారు 400 మంది వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, శిశువైద్య నూతన ఆవిష్కరణల్లో భారతీయ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కొందరు నవజాత శిశువులు హృద్రోగ సమస్యలతో పుడుతున్నారని గతంలో వారు జీవించే అవకాశాలు తక్కువగా ఉండేవని అన్నారు. నూతన ఆవిష్కరణల సహకారంతో నిపుణులైన రెయిన్‌బో ఆస్పత్రి వైద్యులు గతేడాది కేవలం 900 గ్రాముల బరువుతో జన్మించిన నవజాత శిశువుకు శస్త్ర చికిత్స చేసి పేస్ మేకర్‌ను విజయవంతంగా అమర్చారన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ ఎస్.రాంప్రసాద్ మాట్లాడుతూ శిశువుల ప్రాణాలు కాపాడటంలో కార్పొరేట్ వైద్య శాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. డాక్టర్ శ్రీకాంత్ దోమల, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ యూనిట్ హెడ్ గుణశేఖర చౌదరి మాట్లాడుతూ, ప్రతియేటా రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతు న్నారన్నారు. సదస్సు ప్రారంభకులు డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ మల్లిఖార్జునరావు డాక్టర్ అనీల్ కుమార్, డాక్టర్ ఎస్.రాంప్రసాద్ తదితరులు జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సదస్సులో డాక్టర్ వి.వంశీ శివరామరాజు, డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ డివిఎస్ శ్రీధర్, డాక్టర్ ఎన్.హేమకుమార్, డాక్టర్ పి.రమేష కుమార్, డాక్టర్ కె.శివ సత్య ప్రసూన్ మాట్లాడారు. రెయిన్‌బో స్పెక్ట్రం ప్రారంభ సంచికను ఆవిష్కరించారు. దేశంలోని పలువురు వైద్యులకు బోధన చేసిన ప్రొఫెసర్ ఆర్ముగం దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో వివిధ అంశాలపై డాక్టర్ లేకేష్ లింగప్ప, డాక్టర్ ప్రశాంత్ బాచిన, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ వెంకట్రామ్ తెల్లపల్లి డాక్టర్ వీణ అక్కినేని, డాక్టర్ సత్యప్రసాద్ వి.వి.ఆర్., డాక్టర్ శిరీషా కుసుమ, డాక్టర్ పి.వి.ఎల్. ఎన్. మూర్తి, డాక్టర్ శివసత్య ప్రసూన్ చర్చా కార్యక్రమాలు నిర్వహించారు.



రెయిన్‌బో స్పెక్ట్రం సంచికను ఆవిష్కరిస్తున్న వైద్యులు